# ప్రాసక్రీడలు

## పురాణం సూర్యప్రకాశరావు

కుటుంబరావు ఆ ఊరుకు కొత్త. ఆ ఊరు కుటుంబరావుకు కొత్త. మొట్టమొదటిసారి ఉద్యోగ జీవితంలోకి అడుగు పెడుతూనే ఈ ఊరు రావల్సి వచ్చింది. రెండురోజుల క్రితమే ఈ ఇంట్లోకి కాపరం దిగారు. కుటుంబరావు వచ్చిన రోజు రాత్రి పంకజంతో అన్నాడు. "నాకూ ఉద్యోగం చెయ్యటం కొత్త అనుభవమే. మొదట్లో కొంతకాలం వరకూ అనుభవం ఉన్న పక్క గుమాస్తా మాట సహాయం నా కెల్లా అవసరం ఉంటుందో గృహకృత్యాల్లో - పెదది - ఇంటావిడ సలహా అడిగి తెలుసుకోవటం నీకూ అవసరమే" అని.

"ఏదో నాకు చేతనయినట్టుగా నిర్వహిస్తాను నా బాధ్యతల్ని" అంది పంకజం.

"ముందు పనిమనిషిని కుదిర్చి పెట్టమని అడుగు" అని కూడా అన్నాడు కుటుంబరావు. 'అలాగే' అంది పంకజం.

*　　　*　　　*

"మీ ఎరికన మంచి పనిమనిషి ఎవరైనా ఉంటే కుదిర్చి పెట్టండి పిన్నిగారూ!" అంది పంకజం ఇంటావిడ కాంతమ్మగారితో.

ఎవరుంటారమ్మాయి ఇక్కడ! పోనీ మా పనిమనిషి ఉందిగా?" అంది కాంతమ్మ.

"ముసల్ది ఇన్నిళ్ళల్లో చాకిరీ చెయ్యటం కష్టం. ఏ వేళ పన్లు ఆ వేళకి అవుతేగాని నాకూ తెరిపిగా ఉండదు. ఇప్పటికే రెండు మూడిళ్ళల్లో పనిచేస్తోంది. ఎందుకొచ్చిందిలెండి దానికీ కష్టం, మనకీ సుఖం ఉండదు" అంది పంకజం.

"నువ్వు చెప్పింది నిజం కాదనను కాని ఏమాట కామాటే చెప్పాలి. మా ఔళ్ళ నుంచి పనిచేస్తోందా ఏనాడూ ఇబ్బంది అన్నమాట ఎరగం. బుద్ధి ఎంత మంచిదనుకున్నారు?" అంటూ కాంతమ్మ పనిమనిషి రత్నాలు, నమ్మకం, నిజాయితీ ఋజువు చేసే ఘట్టాలెన్నో పంకజానికి వినిపించింది.

"అలాగా!" అంది పంకజం ఆశ్చర్యంగా. "అయితే అడిగి చూడండి. దాన్నే కుదుర్చుకుంటాను. మీరింతగా చెబుతుంటే కాదని మరొకర్ని పెట్టుకుంటే అదెలాటిదౌతుందో?"

అలాగే రేపు కనుక్కుంటాను అంది కాంతమ్మ.

*　　　*　　　*

ఉదయం లేస్తూనే తలుపు తెరిచేసరికి పనిమనిషి రత్నాలు నవ్వుముఖంతో ఎదురుపడింది పంకజానికి.

"పనిమనిషి కావాలన్నారు కదమ్మా" అంది రత్నాలు.

"ఎవరు చెప్పారే?"

"అమ్మగోరు చెప్పారు"

"నువ్వు సరిగ్గా చేస్తావో లేదో అని ఆలోచిస్తున్నానే!"

"అదేం దమ్మోయి నాకేటి? నాలుగు రోజులు నాపని చూసి మరీ కుదుర్చుకోండి" అంది రత్నాలు.

"ఎన్నిళ్ళల్లో పనిచేస్తున్నావు?" అని ప్రశ్నించింది పంకజం. తన ఉద్దేశం రెండు మూడు ఇళ్ళల్లో మాత్రం పనిచేసే మనిషయితే దాని పనది తెరిపిగా చేసుకుంటుందని.

"లీల్ల లక్ష్మమ్మగారిలూ, మన అమ్మగారిల్లూ మరెక్కడా చెయ్యటంలేదమ్మా"

"సరే! అయితే మా యింట్లో నువ్వు చెయ్యాల్సిన పనల్లా పాచిఊడవటం అంట్లు తోమటం, అవసరమైతే చిల్లరమల్లరపనులు కూడా చెయ్యాలి" అంది పంకజం. చివరికి "ఎంత పుచ్చుకుంటావు చెప్పు" అని అడిగింది.

"మీకు తెలియం దేముందిలెండి" అంది రత్నాలు చేతులు నలుపుతూను.

"అదేమన్నమాటే కష్టపడేదానివి నువ్వా నేనా. రూపా యిస్తానంటా ననుకో నువ్వు చేస్తావూ?"

"మీరలా కష్టం తెలుసుకోని మనుషులు కారని నాకు తెలుసునమ్మో! పరాచికాలాడుతున్నారు అమ్మగారు" అంటూ నవ్వేసింది రత్నాలు.

"అది సరేగాని కచ్చితంగా ఎం తిమ్మంటావు చెప్పు. నా కవతల పనుంది"

"నాలుగు రూపాయిలివ్వండి చాలు" అంది రత్నాలు.

"సరె రేపట్నించి రా" అంది పంకజం.

రత్నాలు ముఖం తృప్తితో విప్పారింది. "కుండెగల మహాతల్లి" అనుకుంది మనసులో. సాధారణంగా పనిమనిషిని కుదుర్చుకోవటం ఇంత సులభంగా, సవ్యంగా జరిగే పనిగాదు. 'అలాగేనమ్మా' అంటూ రత్నాలు వెళిపోయింది.

ఆ సాయంత్రం ఆ మాటా ఈ మాటా చెబుతూ "రత్నాలు రేపట్నించి వచ్చి పనిచేస్తుంది. మనిషి మంచిదిలాగా నేవుంది" అంది పంకజం కాంతమ్మతో.

"ఎం తిస్తున్నారు?" అని అడిగింది కాంతమ్మ.

"నాలుగిమ్మంది. సరేనన్నాను."

"ఆఁ!" ఆశ్చర్యంగా నోరు అవులించేసింది కాంతమ్మ. "ఇద్దరు మనుషులు కాఫీలు కూడా తాగరుకదా ఏమంత పనుంటుందమ్మాయి? ఏవిటో అనుకున్నాను! నిన్ను బుట్టలో వేసింది" అంది దవడలు నొక్కుకుంటూను.

"కాదూ కూడదూ అంటే మాడున్నరకు చేస్తుం దనుకోండి. అర్ధ రూపాయిలో పోయే దేముందిలెండి పిన్నిగారూ! ముసల్ది పాపం!" అంది పంకజం

"ఏమోలే నేనంత భారీగా ఇవ్వలేను సుమా!" అంది కాంతమ్మ.

పంకజానికి కష్టంవేసిన మాట నిజం. "దాని కేముందిలెండి. మీకు సబబనితోచింది మీ రిస్తున్నారు. దానికి ఎష్టమైతే అది మాత్రం ఒప్పుకుంటుందా?" అంది పైకి.

"నేను మూడు రూపాయి లిస్తున్నాను."

ఎటొచ్చి రూపాయేగా తేడా! నెల నెలా ఓ రూపాయి దానం చేసుకుంటున్నాననుకుని తృప్తి పడతాను." అంది పంకజం.

కాంతమ్మగారు మౌనం వహించారు. ఈ ముఖభావాన్ని బట్టి ఆమె అంతర్యాన్ని గ్రహించిన పంకజం "వస్తానండి పిన్నిగారూ!" అంటూ లోపలికి వచ్చేసింది. "ఎంత నిర్లక్ష్యం!" అనుకుంది కాంతమ్మ. ఆవిడ చాలాసేపటివరకూ ఆ విషయమే ఆలోచిస్తూ ఉండిపోయింది.

నిన్న ఆనోటితోనే గా పనిమనిషిగురించి ఆకాశాని కెత్తేసింది. ఇంతలో ఎలా తేలిపోయిందో!" అనుకుంది పంకజం.

ఆరాత్రి జరిగిన సంగతంతా భర్త చెవిన వేసింది పంకజం. "అప్పుడే విభేదాలు

# ★ ప్రాసక్రీడలు ★

మొదలయ్యే యన్నమాట!" అన్నాడు కుటుంబరావు.

"ఇందులో విభేదాల కేముందండీ?"

"అదేవిటో ఇప్పుడు చెప్పినా నీకు బోధపడదు. అనుభవంలోగాని అర్థం కాదు" అన్నాడు కుటుంబరావు. "అనవసరంగా తగాదాలూ తంపులూ రాకుండా చూసుకో" అని కూడా హెచ్చరించాడు పంకజాన్ని. పంకజం అయోమయంగా అతని ముఖంలోకి చూసింది.

మొర్నాడు రత్నాలు పనిలో చేరింది. రత్నాలు పనికి తను తృప్తిపడిం దనటానికి నిదర్శనంగా "సాయంత్రం ఇంటికి వెళ్ళేటప్పుడు అన్నముంది పట్టుకెళ్ళవే" అంది పంకజం.

ఆ సాయంత్రం ఇద్దరు మనుషులకి సరిపోయే అన్నం విస్తరాకులో పెట్టుకుని రత్నాలు తీసుకువెళ్ళటం కాంతమ్మ పసిగట్టింది. కాంతమ్మ ముక్కుపుటాలు ఎగరేస్తూ నసుగుతూ లోపలికి వెళ్ళిపోయింది. ఆరోజు కూడా పంకజాన్ని పలకరించలేదు కాంతమ్మ.

పంకజానికి ఆ ధ్యాసే లేదు.

* * *

మొర్నాడు భోజనాలదగ్గిర "ఒంకాయకూర బొత్తిగా రుచిలేదు. ఇందులో ఏవితక్కువైందో కూడా చెప్పటం కష్టంగా ఉంగ" అన్నాడు కుటుంబరావు చిరాగ్గా.

"ఎంత బాగా చెయ్యాలనుకున్నా అంతకంటే కుదరటంలేదు" అంది పంకజం.

"చేతయినవాళ్ళ సలహా తీసుకోవటం చేతకానివాళ్లు చెయ్యాల్సినపని. ఇంటావిడ్ని అడుగుతూండమని చెప్పటంలా?"

"ఆవిడ నాతో మాట్లాడటం మానేసింది" అంది పంకజం మెల్లగా.

"ఏం?"

"అదే నాకూ బోధపట్టంలేదు."

"నేను మొదటే చెప్పాను. నలుగురిమధ్యకాని మసులుకోలేనంటూ ఇంత పొడుగు ఉత్తరం రాశావు. లేకుంటే విడిగా వుండే మరోభాగం చూసేవాడ్ని." అన్నాడు కుటుంబరావు తప్పంతా పంకజంమీద నెట్టేస్తూను.

"ఏమో! ఒక్కతినీ బిక్కుబిక్కుమంటూ ఉండటం అలవాటు లేదేమో తోడుగా పలకరించే వాళ్ళుంటే కాలక్షేపంగా ఉంటుందికదా అని ఉద్దేశపడ్డాను." అంది పంకజం తన్ను సమర్థించుకుంటూను.

"ఇప్పుడు భరించలేనంత సందడిగా ఉంటుందితే" అంటూ వ్యంగ్యంగా నవ్వుతూ చెయ్యి కడుక్కున్నాడు కుటుంబరావు.

నిష్కారణంగా కాంతమ్మ తన విషయంలో మాటా మంతీ లేకుండా ముభావంగా, కోపంగా ఉండటానికి తగిన కారణం పంకజం ఊహించలేకపోయింది. బహుశః ఆమె స్వభావమే అంతకాబోలు అనుకుని సర్దుకోబోయింది పంకజం. అయితే ఆ సాయంత్రం జరిగిన మరో సంఘటనతో ఈ ప్రవర్తనని కేవలం ఆమె స్వభావంగా తీసిపారెయ్యటానికి వీల్లేదని తేలిపోయింది. ఆమెకు తనమీద ఏ కారణంవల్లనో ఆగ్రహం వచ్చిందని స్పష్టపడింది

"ఉన్నవాళ్ళిద్దరన్న మాటేగాని తీరూ తావీ లేని మనుషులు" కాంతమ్మ ఈ మాటలు పొరుగింటి ఆవిడితో అనటం పంకజం స్పష్టంగా విన్నది. "ఏమోలే ఎవరి గురించో" అనుకుంది మొదట్లో.

అయితే కాంతమ్మ చెప్పదల్చుకున్నది అంతటితో వదలిపెట్ట దల్చుకోలేదు. "చిన్నవాళ్ళుగదా తెలియదేమో అని చెప్పబోతే లత్యపెడితేనా? ఎంత భారీతనం! ఎంత ఘరానాగా మాట్లాడిం దనుకున్నారు."

బహుశః ఆవలి వ్యక్తి ఈవిడ చెప్పే మాటలు శ్రద్ధగా వింటూఉండాలి. పంకజానికి అనుమానం వేసింది. చేసే పనివదిలిపెట్టి పెరటి గుమ్మంవార నిలబడింది పంకజం. అక్కడికి వాళ్లు మాట్లాడుకున్నవన్నీ స్పష్టంగా వినబడతాయి.

ఆ తర్వాత కాంతమ్మ ఏవేవిటో చెప్పింది. కడుపులో మండిపోయింది పంకజానికి. నాలుగూ ముఖం వాచేట్లు చివాట్లు పెడదామన్నంత ఉద్రేకం పుట్టినా ముందు వెనుక ఆలోచించి తమాయించుకుంది పంకజం. ఆరాత్రి భర్తకీ సంఘటన చెప్పే వరకూ మనసు మనసులోలేదు. అంతా చెప్పింతర్వాత "చూశారుటండీ ఆవిడ మాటలు" అంది రోషంగా.

"పోనిద్దూ! ఆవిడతో మనకేవిటి" అన్నాడు కుటుంబరావు. ఇవి చూట్టానికి చిలిపికయ్యాల్లాగుంటాయి గాని ప్రాణాలు తోడేస్తాయి. రెండు తెగల్లో ఏ ఒక్కరైనా సర్దుకు నేవాళ్ళు లేకపోతే ఈ తగాదాలు ఎంతవరకూ పోతాయో కూడా కుటుంబరావుకు తెలుసు. "నువ్వుమాత్రం నోరు జారలేదుగా" అన్నాడు.

దృష్టిదోషంవున్న ఒక పెద్ద మనిషి పొలాలగట్టు మీదగా పడిపోతున్నాడు. ఇంతలో పెద్ద గాలి వీచింది. ఆ గాలికి ఆయన తలమీదనున్న టోపీ ఎగిరిపోయింది. పారిపోతున్న టోపీని పట్టుకోవటానికిగాను యీయన కూడా పరిగెత్తటం ప్రారంభించాడు.

చాలాదూరం పరిగెత్తాడు. అంతలో ఒకామె యీయన వెంటబడి కేకలూ అవీ వేసి ఎట్లాగయితేనేం, యీయన్ని ఆపేసింది. దగ్గిర కొచ్చాక "ఎందుకయ్యా పరిగెత్తుతున్నావ్?" అని అడిగింది.

"గాలికి నా టోపీ ఎగిరిపోతేనూ, పట్టుకొందామనీ..."

"ఏడిసినట్లే వుంది. నువ్వు పట్టుకోబోయేది మా యింటి కోడిపుంజు నీ టోపీ కాదయ్యా!" అంది ఆ ఇల్లాలు.


## నారసింహ లేహ్యము




బంగారు చేర్చబడినది. మేహము, నిశ్శక్తి, నిస్సత్తువ, శుక్లనష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు॥ డబ్బి రు. 8-4-0 పోస్టేజి 15 అ.

సి. పి. ఏ. & కంపెని. "ఆయుర్వేదసమాజం" పెరిదపి- నెల్లూరు జిల్లా.

## కుష్ఠు ★ బొల్లి

శగ్గిరా మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు, గ్యారంటి చికిత్స, క్యాటలాగు ఉచితం. జి వి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) "భాస్కరాశ్రమము" గోపాలపురం. (తూర్పుగోదావరి)

"చాలుగూ దులిపేదాన్నే. దానిరోజులు బాగుండిపోయాయి." అంది పంకజం ఉద్రేకంగా. కుటుంబరావేమీ మాట్లాడలేదు.

నా ఊసు తనకెందుకంట? వాళ్ళదగ్గిరా వీళ్ళదగ్గిరా నానా అవాకులూ చవాకులూ వాగుతే నేనెంత లోకువైపోతాను.

ఈ ధోరణిచూస్తే కుటుంబరావుకు నవ్వొచ్చింది. "స్వయం కృతాపరాధం" "పోయి భోజనంచేసి పడుకో తెల్లవారింతర్వాత ఆలోచిద్దుగాని" అన్నాడు.

*            *            *

అప్పుడప్పుడు అత్యవసరం ఒస్తేగాని పంకజం తనకి పస్లు ఫురమాయించదని రత్నాలుకి తెలుసు. అధవా ఒకటిరెండు సార్లు వెళ్ళాల్సివచ్చినా అణా బేడా చేతులో పెడుతూం డేది.

"నీ కెంతమందే సంతానం?" అని డిఅగింది పంకజం.

"ఒక ఆడబిడ్డ ఒక మగబిడ్డ ఉండేవారు తల్లీ" అంది రత్నాలు విచారంగా.

"ఇప్పు డెక్కడున్నారు వాళ్ళు?" అడిగింది పంకజం.

"యమలోకంలో తల్లీ యమలోకంలో"

ఇక ఆవిషయం గురించి అట్టే పరామర్శించటం మంచిదికాదన్నట్టుగా "నీ మనవలిద్దరూ రాలేదేవే?" అని ప్రసంగ విషయం మార్చింది పంకజం.

ఎందుకు వెధవలు అల్లరిచేస్తారు. ఇంటి కాడే ఒగ్గేశాను."

ఉన్నట్టుండి తమాషా ప్రశ్న వేసింది పంకజం "నీ కెన్నేళ్ళే?" అని. ఇటువంటి ప్రశ్నలు పదహారేళ్ల పంకజం కాబట్టి అడిగింది కాని మరెవ్వరికీ దాని వయసుతో ప్రమేయం ఉండదు. సాధారణంగా ఆ వయసు పిల్లలకే ఇలాటి ప్రశ్నలు వెయ్యాలని బుద్ధిపుట్టేది.

రత్నాలు "నాకు తెలియదు" అంది బుర్ర ఊపుతూను.

పంకజం ఆశ్చర్యంగా "నీ వయస్సు నీకే తెలియకపోవడ మేమిటే?" అంది.

ఎన్నేళ్లయితే ఏముందిలెండి? నా శక్తిని బట్టి నాకు తెలుస్తుందిగా తల్లీ మరింక మూడు నాలుగేళ్ళకన్న ఎక్కువ బ్రతకను" అంది రత్నాలు.

"ఏడిశావులే! పొద్దున్నే అవేం మాటలు? పాడుమాటలు!" అని కోప్పడింది పంకజం. క్షణం ఆగి ఏదో అడగాలనుకుందిగాని మళ్లీ తన కెందుకన్నట్టుగా ఊరుకుంది. అయినా ఉండబట్టలేక గది ఊడుస్తున్న రత్నాలుతో "కాంతమ్మగారంటుంది కదా నువ్విప్పుడు పూర్తిగా మారిపోయావుట! మునుపటి మనిషివే కాదుట! ఏం చెప్పినా చెయ్యటం మానేశావట?" అంది పంకజం ధైర్యంచేసి.

"మీతో చెప్పిందాండి?" అని అడిగింది రత్నాలు.

"లేదు పక్కింటి ఆవిడతో చెబుతుంటే విన్నాను."

మనిషి కనుపిస్తే ఆమెకి ఎక్కడలేని అవసరాలూ ఒస్తాయి! తిరగలేక కాళ్లు బలపాలు కడుతున్నా యమ్మగారూ? ముసలి ముండను ఏం చెయ్యగల్ను చెప్పండి. ఒప్పుకున్న పనిలో లోపం ఉంటే లచ్చ తిట్టండి తలొగ్గుతాను" అంది రత్నాలు.

రత్నాలు వాదం సబబుగానే తోచింది పంకజానికి. "నువ్వన్నమాట సబబుగానే ఉందే" అంది.

ఆసాయంత్రం నిన్నటివేళకే కాంతమ్మ పెరటిగోడదగ్గరకు వెళ్ళి పిన్నిగారూ అని పిలవటం పంకజం విన్నది. చేస్తూచేస్తూన్న పనల్లా ఆపేసి తలుపువారకు వెళ్ళి నిలబడింది.

"ఎవర్ని ఎంతలో ఉంచాలో అంతలో ఉంచాలి. పనిమనిషిని నెత్తి కెక్కించుకుంటే రేపు నీమాట అది లక్ష్య పెడుతుందా? అబ్బే నా మాటంటేనూ నేనంటే పీసమెత్తు గౌరవం ఉంటేనా? మునుపటి రత్నాలు కాదు. దాని కీమధ్య ఎదురు జావాబు చెప్పటంకూడా నేర్చుకుంది"

పంకజానికి ఈ మాటలు వింటుంటే అరికాలిమంట నెత్తి కెక్కింది.

"దాని అంతస్తేం? మన అంతస్తేం? దానితోనా మనకు కాలక్షేపం?" అంది కాంతమ్మ.

"అవునుమరి లోకువైపోం" అంది అవతల వ్యక్తి.

"అలా అని మనం చెప్పగలంటండీ! వినే సంస్కారం ఉండొద్దూ. పల్లెటూరు మోటుతనాలు ఎక్కడికి పోతాయి. బాదస్తపు మొగుడు చెపితే వినడు గిల్లితే ఏడుస్తాడు."

పంకజం ఓర్పు గాలిపడగలా ఒక్కసారు తెగి ఊరుకుంది. "ఏవిటీ అన్నారూ? మేమంతా మోటువాళ్ళమూను మీరు మహా సున్నితమైనవాళ్ళా అన్నమాట! నిన్నట్నుంచి వింటున్నా. ఎందు కెందుకని ఊరుకుంటుంటే మరీ బరితెగించి మాట్లాడుతున్నారే" అంది పంకజం విరుచుకు పడుతూను.

"మాటలు తిన్నగా రానీ అమ్మాయి. నేను మంచిదాన్నిగాను. నిన్ను గురించెవరన్నారు?" అంటూ బుకాయించబోయింది కాంతమ్మ.

"నన్ను బుకాయించకండీ. నే వినలేదనుకున్నారా? నా ఊసు మీ కెందుకంట?" - పంకజం ఇంతవరకూ కాంతమ్మనుద్దేశించి మాట్లాడుతున్నదల్లా "ఆవిడకి జ్ఞానం లేకపోతే మీకన్నా ఉండొద్దుటండీ? పనిచేసిందానితో మాట్లాడినంత మాత్రాన లోకువైపోతాం? ఓనాడు మీ తాతలూ మా తాతలూ పేడ పిసుక్కున్నవాళ్లే. ఈనాడు అంతస్థులు పెరిగిపోయాయి గాని..." అంది పంకజం.

ఎప్పుడైతే రంగంలోకి అసలు వ్యక్తి

ఇటీవల ఒక ఊళ్ళో ఒక గొప్ప బహిరంగసభ జరిగింది. ఆ సభలో ఒక సుప్రసిద్ధ కవి పండితుడు ప్రసంగించాడు. ఆయన ప్రసంగం చాలాబాగుందంటే బాగుందన్నారు శ్రోతలు. సభానంతరం ఆ కవి పండితుడు ఒక మిత్రుని ఇంట్లో విశ్రమించాడు. కవి పండితుడు నిద్ర లేవగానే ఆ మిత్రుని సంతానంలోకల్లా చిన్నదైన సరళ అన్నదిగదా "శాస్త్రి గారూ మీరు చాలా చక్కగా మాట్లాడారండి."

నిజంగా పసిపిల్లలను కూడా ఆనందింపచేయగలిగినందుకు ఆ కవిపండితుడు తనలో తాను ఉప్పొంగిపోయినాడు. మంచం మీద కూచున్నవాడల్లా ఆ ఆరేండ్ల సరళదగ్గరకు వెళ్ళి "నిజంగానా తల్లీ...నా ఉపన్యాసం నీకు బాగున్నదా" అన్నాడు.

"చాలా బాగున్నది. కానీండి మీరు ఇంకా కొంచెం బిగ్గరగా మాట్లాడాలి. మీరు ఏమి చెప్పిందీ మాకు వినబడలా" అన్నది సరళ.

కవి పండితుడు చిత్తయినాడు.



ఎండవేళ చిన్నకునుకు
ఫొటో : దశిక రామలింగేశ్వరరావు-మద్రాసు.

# ప్రాసక్రీడలు

దూకిందో మెలగా తను జారుకుందాం అనుకుంటున్న పొరుగింటావిడ ఈ మాటల్తో అభిమానం అడ్డుపడగా గుటకలు మింగుతూ "ఏవిటీ? నా తాత మేడ పిసుక్కున్నాడూ? నువ్వు చూశావన్న మాట. నోటికి సుద్దీ బద్ధం లేకుండా మాట్లాడుతున్నావే?" అంది పంకజాన్ని కొరకొరా చూస్తూను.

"ఎవరు మీరా నేనా సుద్ధబద్ధం లేకుండా మాట్లాడుతున్నది." అని రెట్టించింది పంకజం.

"మేం ఉన్నమాట అనుకున్నాం. పని మనిషిని, అలా నెత్తి కెక్కించ్చుకుంటే రేపు దానికి లోకువైపోం? నిన్నమటుకు నిన్న బజారుకెళ్ళి అరటిపళ్లు తీసుకురావే అంటే వెళ్ళను గాక వెళ్ళనంది. ఎందుకు వెళ్ళు తుంది? తేపా అణాలూ బేడలూ మప్పుతుంటేను. నువ్వు చేయించుకునే పనెంత? నువ్విచ్చే జీతం ఎంత? నాలుగురూపాయిలిస్తావూ? పూటా ఇంతింత అన్నం పడేస్తావూ? మేమంటే గౌరవం ఉండమంటే ఎందుకుంటుంది ఇదివర కెప్పుడైనా ఇలా సమాధానం చెప్పిందా మరి" మనసులో ఉన్న అక్కసంతా తీర్చుకుంది కాంతమ్మ.

పొరుగింటావిడ ఎప్పుడు జారుకుందో పంకజం గమనించలేదు గోడవతల్నించి గొణుగుడు మాత్రం వినిపిస్తోంది. "నాయిష్టం నే ఇస్తాను నీ కెందుకంట నా ఊసు." అంది పంకజం సాభినయంగా.

మాటకి మాట తెగులు! నువ్వు ముండవంటే నువ్వు రండవ నేవరకూ పరిస్థితులు విషమించేసరికి ఇరుగు పొరుగు వాళ్ళు జోక్యం కల్పించుకోక తప్పలేదు పక్కింటి డాబామీంచి ఇంతసేపునుంచి గమనిస్తున్న తాసిల్దారుగారు ఫక్కున నవ్వేసరికి యదాలాపంగా అటుచూసిన పంకజం చచ్చేటంత అభిమానపడింది. చెదిరిపోయిన జుట్టును మీదికి నెట్టుకుంటూ చరాచరా ఇంట్లోకి వెళ్ళి తలుపు మూసేసుకుంది పంకజం. పెరట్లో ఇంకా ఇద్దరు ముగ్గురు కాంతమ్మతో మాట్లాడుతూనే ఉన్నారు.

"కాదు మరీ! దేనికైనా హద్దూ పద్దూ లేకపోతే దానివల్ల ఎంతిమందికి నష్టం"— ఇది కాంతమ్మ గొంతు కాదు అక్కడ మూగినవాళ్ళల్లో ఎవరిదో అయుంటుంది. "లోకానికికూడా దాని వాదనే సబబుగా తోచింది కాబోలు" అనుకుంది పంకజం. పొయ్యిమీద కూర మాడి మసిఅయిపోయింది. ఈ సందడిలో కుంపటిమీద పాలన్నీ పొంగి పార్లిపోయాయి. ఎక్కడపన్లు అక్కడే ఆగిపోయాయి. మరో గంటకల్లా ఆవురావురుమంటూ కుటుంబరావు వస్తాడు. ఆవేళకి అన్నం ఉడుకుతుందో ఉడకదో అని మరో చంపబాధ పడింది పంకజం బియ్యం కడగటానికి తలుపు తియ్యాలి. వాళ్ళంతా అక్కడే ఉన్నారు పంకజానికి సిగ్గుతో ఒళ్ళంతా కుంచించుకుపోయింది. తన జీవితంలో ఎప్పుడూ ఇటువంటి ఘర్షణపడి ఎరగదు. "ఎంత సిగ్గుమాలిన పని చేశాను? పాడురోజు! లేచిన వేళ మంచిదికాదు" అనుకుంది పంకజం.

* * *

ఆదరాబాదరాగా చేసిపడేసిన వంటకాలని "ఇవాళేదో ప్రత్యేకత ఉంది వంటకాలన్నీ అద్భుతంగా ఉన్నాయి" అని మెచ్చు

మన్నాడు కుటుంబరావు. పంకజం భయంగా పేలవంగా నవ్వింది.

"ఎక్కువ రోజులు ఇక్కడ ఉండటం మంచిది కాదు" అన్నాడు కుటుంబరావు తలవంచుకునే. పంకజం గతుక్కుమంది.

"ఈ వీధిలో ఆడాళ్ళంతా నా కేసి ఎగబడి చూస్తున్నారివాళ. ఏనాటి కెలాటి బుద్ధులు పుడతాయో ఎవరు చెప్పగలరు? అమాయకురాలివి నీకు అన్యాయం జరుగుతుందేమోనని భయంగా ఉంది"

పంకజం ఒక్క నిట్టూర్పుతో తేలిక పడింది. రాత్రి కుటుంబరావు పుస్తకం మూసి కన్ను మూయబోతుంటే "ఎక్కడున్నా వేరుగా ప్రత్యేకంగా ఉండేవాటా ఏదన్నా చూడండి ఈ కొంపకి ఖాళీ చేసేద్దాం." అంది పంకజం.

కుటుంబరావు బిగ్గరగా నవ్వుతూ "వేళాకోళానికన్న మాట. అదే నిజం అనుకున్నావేంటి కొంపతీసి" అన్నాడు.

"అబ్బే అదేం కాదు ఇవాళ కాంతమ్మకీ నాకూ మాటామాటా వచ్చింది" అంది దృష్టి నేలమీదకు మళ్ళించి.

"నిజంగా?"

నేను పనిమనిషిని నెత్తి కెక్కించుకుంటున్నానుట! ఆ కారణంగా అది బరితెగించిపోయి ఆవిడంటే లక్ష్యపెట్టటం లేదుట! ప్రతిపనికీ అణాలూ బేడలూ ఇచ్చి ముప్పుతున్నానట! ఏవేవిటో నోటికొచ్చినట్లల్లా మాట్లాడింది నేనూ నాలుగూ అనేశాను" అంది పంకజం జరిగిందంతా కళ్ళముందు ప్రతిష్ఠించుకుంటూను

"అనుకున్నంతా అయిందన్నమాట" అన్నాడు కుటుంబరావు

"నిజానికి ఇందులో నా తప్పేవిటో మీరే చెప్పండి" అంది పంకజం

"నీ దృష్టిలోనూ నా దృష్టిలోనూ తప్పు కాదు."

"నాకు డబ్బూ ఉంది హృదయమూ ఉంది. ఇచ్చుకుంటాను. వాళ్ళెవరు అడగటానికి?"


నీకు డబ్బూ ఉంది ఔదార్యమూ ఉంది. అన్ని విషయాల్లోనూ వాటిని వినియోగించే వాక్కు మాత్రం పదిమందీ ఇవ్వరు." అన్నాడు కుటుంబరావు.

"అదేవిటి? మీరూ అలాగే అంటారేవిటండీ! వాళ్ళెవరు మధ్యని?" అడిగింది పంకజం.

"వాళ్ళెవరో ఇందాక బోధపడలా?"

"అందరూ కాంతమ్మలాంటివాళ్ళే అవుతారా?"

"ఇటువంటి విషయాల్లో అందరూ ఒకటే! లోకం పోకడే అంత!"



లాల్‌బాగ్‌లో జయచామరాజ్ ఒడయార్ శిలాప్రతిమ

(బెంగుళూరు)

ఫొటో: దశిక రామలింగేశ్వరరావు—మద్రాసు.

ఇప్పుడు తను చేసిన పొరబాటు అర్థం అయింది పంకజానికి; తాను ఆదరించ కూడని మనుషులూ, వాళ్ళపట్ల మెలగవలసిన విధానాలూ ఎవరో, ఏవో ఈ ప్రపంచంలో తాను గమనించాల్సినవి చాలా వున్నాయని. ఆశ్చర్యంగా ముక్కుమీద వేలు వేసుకొని తల అడ్డంగా ఊపింది పంకజం.

★

శ్రీమదాంధ్ర
మహాభారతము
ఉద్యోగపర్వము
వెల రూ 1-0-0
ఆంధ్ర గ్రంథమాల, మదరాసు